

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,19 జూన్ 2025

8 పేజీలు



నాన్ లేఅవుట్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నవిల్లాలు

నాన్ లేఅవుట్‌లో అక్రమంగా విల్లాలు... పంచాయితీ సెక్రటరీ అవినీతి






అవినీతిపై జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కన్నెర్ర

## పంచాయితీ అధికారులపై

# కలెక్టర్ కన్నెర్ర

- 'సెక్రటరీ సారూ...! తగ్గాలీ మీరు' సూర్యలో కథనం తీవ్ర ప్రకంపనలు సృష్టించింది
- జిల్లా కలెక్టర్ షాన్మోహన్ పూర్తి విచారణకు ఆదేశాలు
- అనుమతులు లేని నాన్ లేఅవుట్‌లో నిర్మాణానికి ప్లాన్లు లేని గ్రూప్ ఆఫ్ హౌస్ విల్లాలు అక్రమ నిర్మాణాలపై విస్తుబోయిన యంత్రాంగం
- 30 అడుగుల రోడ్లు కాగితాల్లోనే చూపించి చేసిన ఘరానా మోసంపై తీవ్ర పరిణామాలు...
- అక్రమాల వెనుకున్నదెవరన్నది ఆరా తీస్తున్న యంత్రాంగం
- అనుమతులు లేకుండా నిర్మించేస్తున్న నాలుగు విల్లాలకు దొడ్డిదారిలో ఇప్పుడు ప్లాన్లు ఇవ్వడానికి సెక్రటరీ మంతనాలట!
- పేపర్లలో కథనాలు వచ్చినా...విచారణకు ఆదేశించినా... అక్రమ నిర్మాణాలు ఆపని బిల్డర్
- మామూళ్ళు లక్షల్లో ఇచ్చాం...మాకేంటి భయం! కళ్ళముందే కట్టేస్తున్నాం...దమ్ముంటే అడ్డుకోండి అంటూ బరితెగిస్తున్న బిల్డర్
- ఏమీ చేయలేని పరిస్థితిలో అవినీతిలో సెక్రటరీ
- కలెక్టర్ షాన్మోహన్ స్పందనతో ఠారెత్తుతున్న అక్రమార్కులు...

నిబంధనలు ఏమాత్రం పట్టకుండా ...ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు కట్టకుండా... సిమెంటు రోడ్లు, డ్రైన్లు, కరెంట్, వీధి కుళాయిలు లాంటి మౌలిక వసతులు కల్పించనవసరం లేకుండా... పదిశాతం సామాజిక స్థలం ఇవ్వకుండా... కేవలం 18 అడుగుల దారి మార్గాలు సర్పవరం గ్రామ పంచాయితీకి దస్తావేజు నెంబర్ 5110/2024తో దానంగా ఇప్పించి... రూపాయి ఫీజు కూడా ప్రభుత్వానికి కట్టనివ్వకుండా నాన్ లేఅవుట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అవినీతి సామ్రాట్‌గా సర్పవరం సెక్రటరీ కీర్తికెక్కాడు. అంతటితో అతని ధనదాహం ఆగలేదు. నాన్-లేఅవుట్‌ని భూమి మీద వేసి ఫ్లాట్లుగా విడదీయడమే అతి కష్టం అనుకుంటే... అంతకు మించి అక్రమానికి సెక్రటరీ విధి నిర్వహణలో పాల్పడ్డాడు. కావుడా ఎల్‌టిపి శ్రీకృష్ణయ్యతో నాన్-లేఅవుట్‌లో ప్లాట్‌లకు పంచాయితీలో ప్లాన్ల కోసం దరఖాస్తు చేయించి... దానంగా పంచాయితీకి ఇచ్చిన 18 అడుగుల రోడ్డులో రెండు వైపులా 6 అడుగులు దారి కోసం వదిలినట్లు మొత్తం 30 అడుగుల రోడ్లు ఉన్నట్లుగా చూపించి బి.ఎ.నెం.326/24, బి.ఎ.నెం.327/24, బి.ఎ.నెం.15/25 గా మూడు ప్లాన్లను నిబంధనలకు పూర్తి విరుద్ధంగా లక్షల్లో లంచాలు దిగమింగి సెక్రటరీ అనుమతులు ఇచ్చేయడం తీవ్ర నేరంగా ఆరోపిస్తున్నారు. అక్రమాల పుట్ట ఎక్కడ కూడా ఆగలేదు.

కేటుగాడు అయిన బిల్డర్ మరింత బరితెగించి ఎటువంటి అనుమతులు పొందకుండా లక్షలకు లక్షలు లంచాలుగా ఎందుకు ఇవ్వడం అనుకుని మరో నాలుగు విల్లాలు పూర్తి అక్రమంగా నిర్మాణం మొదలుపెట్టేసి దాదాపుగా 90 శాతం పనులు పూర్తి చేసేసాడు. ఈ అక్రమం, ఘరానా మోసాల గురించి పత్రికల్లో వార్తలు వచ్చినా, ఫిర్యాదులు అందినా నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు...మామూళ్ళు లక్షల్లో ఇచ్చాం... మాకేంటి భయం అని బహిరంగంగా బిల్డర్ రెచ్చిపోతున్నట్లు ... ఇప్పటికీ నిర్మాణ పనులు ఆపకుండా ఎదిరించి చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల జూన్ 14న సూర్యలో ప్రచురితమైన సంచలన కథనంతో ఈ అవినీతి వ్యవహారం తుట్ట కదిలి వెలుగులోకి రావడంతో కలెక్టర్ షాన్మోహన్ చాలా తీవ్రంగా పరిగణించి, విచారణ వెంటనే నిర్వహించి అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించినట్లు సమాచారం. వ్యవసాయ భూమికి ల్యాండ్ కన్వర్షన్, రెవిన్యూ స్కెచ్ లేకుండా నాన్-లేఅవుట్ ప్లాన్ గీయించి 18 అడుగులతోనే పది ప్లాట్లు విడగొట్టి అందులో అక్రమంగా దొడ్డిదారిలో విల్లాలకు అనుమతులు మంజూరు చేసిన అవినీతి భాగోతాన్ని వెలుగులోకి తెచ్చిన సూర్య కథనంతో కలెక్టర్ షాన్మోహన్ స్పందనపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

## ఏడిబి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,మేజర్‌న్యూస్** : సాగరమాల పథకంలో భాగంగా కాకినాడ బీచ్ నుండి రాజానగరం వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డు ఆధునికరణ, విస్తరణ పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడంతో స్వయంగా రంగంలోకి దిగిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం సంబంధిత అధికారులు, గుత్తేదారులతో కలిసి ఉండూరు జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులను, అలాగే సామర్లకోట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పనులను

- తరువాయి 2లో..

## మంత్రి నారా లోకేష్ ఢిల్లీ సుడిగాలి పర్యటనలో ఎంపీ సానా సతీష్‌బాబు

### - పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి







**కాకినాడ, మేజర్‌న్యూస్** : నారా లోకేష్ బాబు పర్యటనలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన సహచర ఎంపీలతో కలసి పాల్గొన్నారు. మొదట ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌ని ఆయన అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర-రాష్ట్ర సహకారం, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగింది. తదుపరి భారత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, మంత్రి నారా లోకేష్ ఆహార ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు, పెట్టుబడి అవకాశాలు మరియు సహకార అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్రమంత్రిని నారా లోకేష్ కోరడం జరిగింది. తదుపరి కేంద్ర విద్యా శాఖ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖలకు మంత్రిదర్మేంద్ర ప్రధాన్‌ని కలిశారు.

- తరువాయి 2లో..

## ప్రభుత్వ కళాశాలలో

# రూ.2లక్షలతో అభివృద్ధి పనులు





– ప్రారంభించిన కమిటీ సభ్యులు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో త్రాగునీటి సమస్య కారణంగా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. విద్యార్థుల సమస్యను కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సూర్య నారాయణ రెడ్డి, కళాశాల కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి,సభ్యులు జక్కంపూడి రామకృష్ణ పెచ్చెటి చిన్నారావు, తేతలి విశ్వేశ్వర్ రెడ్డి లు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు రూ.2 లక్షల సొంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ నిర్మించి కుళాయిలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల మాణిక్యాలరావు, పల్లా శ్రీను, కళాశాల లెక్చరర్లు ఎం.వెంకటేశ్వరరావు, జి.వి. రమణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎఫ్ఎస్ఎమ్ పేరుతో వైఎస్ఆర్సిపి రూ.10కోట్లకు పైగా అవినీతి




– అవినీతి రహిత పాలని కూటమి లక్ష్యం: విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** అవినీతి రహిత పాలనయే కూటమి లక్ష్యమని,ప్రజాప్రతినిధులు అవినీతిరహిత పరిపాలన చేసిననాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రజలుసుభిక్షంగా ఉంటారని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి ఆకాంక్షించి గెలిపించాలని అన్నారు. కాలువలను చెత్తాచెదారం వేయకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వారికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. శానిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ఇష్టారాజ్యంగా చెత్త పారే వేయకుండా కంపోస్ట్ యాడ్ నందు ట్రాక్టర్ ద్వారా వదిలివేయాలని కోరారు. అక్రమంగా చెరువులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తక్షణం అటువంటి ప్రదేశాలను గుర్తించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అటువంటి ప్రదేశాలను ఎమ్మార్వో ఆధ్వర్యంలో తీసుకొని కంపోస్ట్ యార్డ్ గా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్లాస్టిక్ రహిత సమాజానికి, నియోజకవర్గ అభివృద్ధికి దాతల సహాయ సహకారాలు ఎంతైనా అవసరమని బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు.గ్రామాలలో సిఎఫ్ఎస్ ఎమ్ పేరుతో వైసిపి పాలనలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆయన దుయ్యబట్టారు. సిఎఫ్ఎస్ఎమ్ పేరుతో నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలలో రూ.10 కోట్లకు పైగా అవినీతి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పి ఎం ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, తాసిల్దార్ సునీల్ కుమార్, పెంటపాడు తాసిల్దార్, రాజరాజేశ్వరి, డి రవిబాబు,ఎండిఓ రంగనాథ్,ఎండిఓ బాలాజీ,డిఈఈ పబ్లిక్ హెల్త్ విజయ్, ఇరిగేషన్ ఏఈఈ సుధారాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి




– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 20న స్థానిక సూర్య రాయ గ్రంథాలయ హాలు నందు జరిగే నియోజకవర్గ స్థాయి సిపిఐ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ పిలుపునిచ్చారు. మహా సభకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం పేదవాడి విద్య, వైద్యం కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ప్రజా సమస్యలు, నిత్యావసర ధరలు, పెట్రోలు, విద్యుత్తు, రవాణా చార్జీలు పెంపుపై ఉపాధి సామాజిక న్యాయం కోసంనిత్యము అలుపెరగని 100ఏళ్ల సుదీర్ఘ పోరాటాల్లో విజయకేతనం ఎగురవేసిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. సిపిఐ పార్టీని బలపర్చవలసిన అవసరం ఉందన్నారు.

ఈకార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కేశవరపు అప్పలరాజు మాట్లాడుతూ... భూమిని కబ్జాదారుల పాలుకాకుండా పేదలకు పంచమని అడుగుతుంటే సమాధానాలతో సరిపెడుతున్నారని, పోరాడేవారికి సహకరించట్లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేసబోయిన గోవిందు, చింతపల్లి నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి అప్పారావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అధికారులపై..

# కలెక్టర్ కన్నెర్ర




**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ప్రభుత్వాదాయానికి కన్నం పెట్టి అప్పనంగా అక్రమాలతో లక్షలు కొట్టేయాలంటే కొందరు దొంగలకు మహా సరదా... ఎంతగానంటే... లేనివి ఉన్నట్లు చూపి సర్పవరం గ్రామ పంచాయితీ సెక్రటరీని అవినీతి వలలో దింపి నాన్–లేఅవుట్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా 18 అడుగుల రోడ్లతో 10 ప్లాట్లుగా విడదీసిన ప్లాన్ ప్రకారం నాలుగు గ్రూప్ ఆఫ్ హౌస్ విల్లాలు, దొడ్డిదారిలో మరో మూడు విల్లాలు కలిపి ఏడు విల్లాలు అక్రమంగా కట్టేసేంత... ఇలా కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామ పంచాయితీలో అక్రమంగా నిబంధనలకు వ్యతిరేకంగా నాన్–లేఅవుట్లు పురుడు పోసుకుంటున్నాయి. సెక్రటరీ ఇదే గ్రామంలో ఆర్థికంగా మరింత అక్రమ వ్యవహారాలు నడిపినట్లు చెబుతున్నారు. నాన్ లేఅవుట్‌లో నిబంధనలు కాలరాస్తూ... లక్షల్లో ప్రభుత్వాదాయానికి కన్నం పెట్టి 18 అడుగుల రోడ్లలో అక్రమ విల్లాల నిర్మాణం జరిపినట్లు స్పష్టమవుతోంది. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఈ అవినీతి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక అందించాలని ఆదేశించిన క్రమంలో కదలిన యంత్రాంగం... వాస్తవాలను నివేదిక రూపంలో అందిస్తే పంచాయితీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తప్పవని చర్చిస్తున్నారు. అతను అక్రమంగా లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని ఇచ్చిన మూడు ప్లాన్లను రద్దు చేయడం ఖాయంగా తెలుస్తోంది. ఎల్‌టిపి శ్రీకృష్ణయ్య చట్టం నుంచి తప్పించుకునే ప్రసక్తే లేదని చర్చ.

**సెక్రటరీ వెనుక ఎవరు..**కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంతో పాటు తిమ్మాపురం గ్రామానికి కూడా పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో అవినీతి వ్యవహారాల్లో ఇతని హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయిస్తూ ఫైలు కదుపుతున్నట్లు సమాచారం. అతని వెనుక ఒక నెట్వర్క్ ఏర్పడి లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం. ఆ నెట్వర్క్‌ఉన్నఅధికారులు ఇతన్ని కాపాడుతుండడంతో ఎంతటి అక్రమానికైనా తెగిస్తున్నట్లు తెలుస్తోంది. సూర్య పత్రిక కథనం ద్వారా అత్యంత అవినీతి వ్యవహారం బయటపడిన కనీసం అంతంపై చర్యలు కనబడకపోవడం చూస్తుంటే ఇతని వెనుక జిల్లాస్థాయిలో ఉన్నతాధికారులు అండ ఉందేమో అనిపిస్తుంది. అదే నిజమైతే నిజాయితీగల జిల్లా కలెక్టర్ షాన్మోహన్ అటువంటి అవినీతిపరులను ఏరివేయడంలో ఆయనకు ఆయనే సాటి.

**డిపివో వరప్రసాదే పరిశీలన చెయ్యాలి..**జిల్లా పంచాయితీ అధికారి వి.వరప్రసాద్ ఈ అవినీతి, అక్రమ నిర్మాణాల వ్యవహారంలో విచారణ చేస్తేనే వాస్తవాలు బయటికి వస్తాయని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఉండే జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే లక్షలాది రూపాయలు లంచాలుగా తీసుకుని ఇన్ని అక్రమాలకు బరితెగిస్తే చర్యలు తీసుకోకపోతే... ఇంతమంది అధికారులు ఉండి వ్యర్థంగా చెబుతున్నారు. కాబట్టి జిల్లా పంచాయితీ అధికారి వరప్రసాద్ స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలన చేస్తే... ఎంత బరితెగించి, నిబంధనలకు వ్యతిరేకంగా అవినీతి సొమ్ముకు చేతులు చాచి విధి నిర్వహణలో ఘోర తప్పులు చేసిన సెక్రటరీ అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు చెబుతున్నారు.మరిఏమిజరుగుతుందో వేచి చూద్దాం...

## ఏడిబి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడిబి రోడ్డు విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇప్పటికే 80శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులుసకాలంలో పూర్తిచేసి అందుబాటు లోకి తీసుకొస్తామని తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ ఢిల్లీ సుడిగాలి పర్యటనలో ఎంపీ సానా సతీష్‌బాబు

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలోరాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుతోపాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని శివనాథ్(చిన్ని), భైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు.

# ఔషధాలు కలిగిన ప్రకృతివనరు “చింతచిగురు”

## - లంక ప్రాంతాలలో విరివిగా లభ్యం.. సమీప పట్టణాలలో అమ్మకం



ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో ఔషధ గుణాలు కలిగి చింతచిగురు తెలుగు సంస్కృతితో ఎంతోపెనవేసుకుంది అని చెప్పడంలో సందేహం లేదు.ప్రకృతి మనకు ప్రసాదించిన ఆయా ఋతువులలో దొరికే పండ్లు,కాయలు అన్ని తినాలి..అపుడే మన శరీరంలో ఇమ్యూనిటీ అనేది పెరుగుతుంది.జూన్ నెలలో దొరికే చింతచిగురును మిస్ చేసుకోకండి దాని వల్ల కలిగే ప్రయోజనాలు అపరిమితం. పెరవలి మండలంలో గోదావరి తీర ప్రాంతంలోని లంకలలో భారీ చింత చెట్లు దర్శనమిస్తూ ఉంటాయి. జూన్ నెల వచ్చిందంటే చాలు ఎక్కడ ఎక్కడ నుండో ప్రజలు ఇక్కడికి వచ్చి చింత చిగురు కోసుకోవడం సర్వసాధారణం. కొద్దిమంది మహిళలు ఇక్కడి చింత చిగురు కోసుకుని సమీప పట్టణాలు తణుకు పాలకొల్లు నిడదవోలు వంటి చోట్లకు తీసుకువెళ్లే అమ్ముకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడం ఇక్కడ చూస్తూ ఉంటాము. “చింత చచ్చినా పులుపు చావలేదు” అన్న సామెతను మీరు వినే ఉంటారు. ఆయా సందర్భాల్లో దీన్ని మనం పోలిక కోసం ఉపయోగిస్తుంటాం. అయితే పులుపు సంగతి ఎలా ఉన్నా చింతను తీసుకోవడంవల్లమనకు ఆరోగ్యకర ప్రయోజనాలే కలుగుతాయి. ప్రధానంగా ఈ కాలంలో విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. రుచికరమైన ఆహారం గానే కాక దీన్ని తినడం వల్ల మనకు ఆరోగ్యం కూడా కలుగుతుంది.ఈ క్రమంలో చింత చిగురును నిత్యం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది.ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చింత చిగురు చెడు కొలెస్టరాల్ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్టరాల్ను పెంచుతుంది.వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింతచిగురునువాడాలి. ఎందుకంటే ఇందులోని ఔషధ కారకాలు వైరస్ ఇన్ఫెక్షన్లపై పోరాడుతాయి.చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.వేడి వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధ పడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది.జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలోచింత చిగురు బాగా ఉపయోగపడుతుంది. చింత చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధి లభిస్తాయి. ఇందువల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు దీంట్లో ఉన్నాయి.పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలు చింత చిగురులో ఉన్నాయి. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించు కుంటాయి. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారు చింత చిగురును తమ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. డయాబెటిస్ ఉన్న వారు కూడా చింత చిగురును వాడవచ్చు. ఇది వారి రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

ఆల్కహాల్ను ఎక్కువగా సేవించడం వల్ల కలిగే హ్యాంగోవర్ నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది.చింత చిగురును పేస్టా చేసి దాన్ని కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి.

ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది. నేత్ర సంబంధ సమస్యలను కూడా చింత చిగురు దూరం చేస్తుంది. కళ్లు దురదగా ఉన్నప్పుడు కొంత చింత చిగురు తింటే ఉపశమనం కలుగుతుంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే చింతచిగురును గోదావరి జిల్లాల వారు ఎక్కువగా పప్పుతో కలిసి వండుతారు. మాంసాహార ప్రియులు మాత్రం మటన్, చేపలు, పచ్చి రొయ్యలు, ఎండు రొయ్యలతో కలిసి వండుతారు. వేసవి కాలంలో మాత్రమే లభించే చింత చిగురును సంవత్సరం పాటు నిల్వ చేసుకుని పొడిగా ఆవకాయగా చేసుకొని వాడుకొనే ప్రజలు కూడా గోదావరి జిల్లాల్లో ఉన్నారు.

# భగ్గుమన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

## - భయంతో పరుగులు తీసిన స్థానికులు



**ఏలేశ్వరం,మేజర్న్యూస్** : ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రధాన రహదారి లో పాత బస్టాండ్ వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి ఒకసారిగా మంటలు చాలారేగాయి.ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఎలా ఉన్నాయి. ఏలేశ్వరం ప్రధాన రహదారిలో ప్రతినిత్యం రద్దీ గుండె పాత బస్టాండ్ సెంటర్లో విద్యుత్ వినియోగం కోసంమూడు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. బుధవారం మధ్యాహ్నం ట్రాన్స్ఫార్మర్ నుండి ఒక్కసారిగా మంటలు చెల్లరాయడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలంతా ఒకసారిగా ఉలిక్కిపడి పరుగులు తీశారు. హఠాత్తుగా చెలరేగిన మంటలకు ట్రాన్స్ఫార్మర్ పేలిపోతుంది ఏమో నన్ను భయంతో ఒకరినొకరు తొక్కుకుంటూ తమ వాహనాలు వదిలి పరుగులు తీశారు. ఈ ట్రాన్స్ఫార్మర్లకు ఎదురుగా పాత బస్టాండు ఒకవైపు మద్యం షాపు మరోవైపు రద్దీగా ఉండే టీ టైం ఉన్నాయి. సాయంత్రం కావడంతో ఓవైపు మద్యం ప్రియులు మరో వైపు చాయ్ ప్రియులు గుమ్మిగూడి ఉన్నారు. పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్లో మంటలు చెల్లారాకడంతో అదిరిపాటుగా ఉన్న వారంతా ఒక్కసారిగా పరుగులు తీశారు. మరికొంతమందికి అయితే అక్కడఏం జరుగుతుందో అర్థం కాక అయోమయస్థితిలో ఉండిపోయారు. కాగా విద్యుత్ శాఖ అధికారులు ఒకరోజు ముందే ఈట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఒక రోజులోనే ట్రాన్స్ఫార్మర్ నుంచి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఇసుకతో మంటలను అదుపు చేశారు. దీనితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా విద్యుత్ ప్రమాదాలకు దారి తీస్తున్న సంఘటనలు పరిశీలిస్తే వారి వైఫల్యాలు ఎక్కువ కనబడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా వేలాడుతూ తెగిపడిన వైర్లు, పగలే విద్యుత్ దీపాలు విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనాలుగా కనబడుతున్నాయి.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన మంత్రి దుర్గేష్

**పెరవలి,మేజర్న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన చెల్లింకి రామకృష్ణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.42,100లు చెక్కును జూన్ 18వ తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందులదుర్గేష్ అందజేశారు. ఈకార్యక్రమంలో పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, నల్లాకులవారిపాలెం జనసేన పార్టీ అధ్యక్షులు కోపెల్ల సీతారామయ్య, జనసేన నాయకులు బండారు వెంకట పట్టాభిరామయ్య, ఇంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సారా రహిత మండలంగా పెరవలి

## - మండల కేంద్రంలో ఎక్సైజ్ సీఐ,ఎంపీపీ, ఎంపీడీవోల ఆధ్వర్యంలో ర్యాలీ

**పెరవలి,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా చేయుటకు చేపట్టిన “నవోదయం 2.0”కార్యక్రమంలో భాగంగా జూన్ 18వ తేదీ బుధవారం ఎక్సైజ్ నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ జయరాం రమేష్బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ జయరాం రమేష్బాబు మాట్లాడుతూ నిడదవోలు ప్రోహిబిష్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెరవలి మండలంలో గతంలో నాటుసారాయి కేసులు నమోదు కాబడిన కానూరు, కానూరు అగ్రహారం, నడుపల్లి కోట మరియు ఉసులుమర్రు గ్రామాలను సి కేటగిరీ గ్రామాలుగా వర్గీకరించి గతంలో నాటుసారాయి కేసులలోని నిందితుల యొక్క ప్రస్తుత స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా మరియు గత రెండు సంవత్సరాల కాలంలో పైన తెలిపిన గ్రామాలలో ఎటువంటి నాటుసారాయికి సంబంధించిన కేసులు నమోదు కాకపోవడం మరియు ప్రస్తుతం పైన తెలిపిన గ్రామాలలో ఉన్న సారాయి నిందితులు వారి జీవనభృతి కొరకు వేరే వృత్తుల్లోకి మారిపోవడం వలన సదరు గ్రామాలు



నాటు సారాయి రహిత గ్రామాలుగా అయినందున, పెరవలి మండలాన్ని నాటు సారాయి రహిత మండలంగా ప్రకటించడమైంది అని నిడదవోలు సర్కిల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయరాం సతీష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, ఎంపీడీవో పద్మజ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, పెరవలి ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు, నిడదవోలు ఎక్సైజ్ సిఐ జయరాం సతీష్ బాబు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.


కనబడుట లేదు
MISSING



సత్యవరపు ముత్యం అనే జమీందార్

పేరు : సత్యవరపు ముత్యం అనే జమీందార్
వయసు : 67 సం.లు
ఎత్తు : 5.2 అడుగులు
మాట్లాడే భాష : తెలుగు
తప్పిపోయిన తేదీ : 06-10-2024
ఇంటినుండి ఇప్పుడే వస్తానని బయలుదేరి వెళ్ళి తిరిగి రాలేదు.

అడ్రస్
ఎస్.రత్న మాధురి
(భార్య)
డోర్ నెం.6-95
కరణం గారి వీధి,
కొత్తపేట (గ్రామం & మండలం)

ది.06-10-2024 తేదీన మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళి వస్తానని తిరిగి రాలేదు. వెళ్ళినప్పుడు తెలుపు బిస్కట్ కలర్ చెక్స్ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి వున్నారు. దయచేసి ఆచూకీ కొరకు ఈ కింది తెలిపిన కుటుంబసభ్యుల ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

9493777488
9848211660

# వేదపరి రక్షణపై ప్రత్యేక దృష్టి - ఉడిపి స్వామీజీ





**కాకినాడ,మేజర్‌న్యూస్** : వేదాలను పరిరక్షించడం ద్వారా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడడమేకాకరానున్న తరానికివాటి ప్రయోజనాలను అందించడానికి వీలు ఉంటుందని ఉడిపి శిరూర్ మఠాధిపతులు శ్రీ వేదవర్ధనతీర్థ స్వామీజీ అన్నారు. కాకినాడ గోదారిగుంటలో వేంచేసి ఉన్న శ్రీ సత్యదేవ మందిరానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ మర్యాదలతో మధ్వపురోహితులు యాతగిరి మద్వేష్ పూర్ణకుంమంతో స్వాగతం పలికారు. అనంతరం దాసాంజనేయ,రమా సాహిత సత్యనారాయణ స్వామి, దాసాంజనేయ మరియు ఉమా సాంబశివస్వామి మూర్తులకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. శిరూర్ మఠ సంస్థాన విఠల దేవతా విగ్రహాలను మందిరంలో ఉంచారు. అనంతరం వాటికి కూడా పూజా కార్యక్రమాన్ని స్వామీజీ చేశారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ 2026 నుండి 28 సంవత్సరం వరకు తాము తొలి పర్యాయ కార్యక్రమాన్ని ఉడిపి క్షేత్రంలో శ్రీకృష్ణ సన్నిధానం నందు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంత భక్తులందరూ ఈ విశేష వేడుకలలో పాల్గొని శ్రీకృష్ణ అనుగ్రహాన్ని పొందాల్సిందిగా స్వామీజీ కోరుతూ దానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను భక్తులకు అందజేశారు. స్వామీజీ మాట్లాడుతూ పర్యాయ కార్యక్రమములో నాలుగు వేదాల పరిరక్షణ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రత్యేక ప్రాజెక్టును రూపకల్పన చేస్తున్నామని ఇందులో భక్తులందరూ పాల్గొని విజయవంతానికి సహకారం అందించాల్సిందిగా సూచించారు. ప్రతిరోజు 20 మంది వేద పండితులచే నాలుగు వేదాల సమగ్ర పారాయణ మరియు ప్రవచన కార్యక్రమాలు జరిగే విధంగా ఏర్పాటు చేస్తున్నామని స్వామీజీ అన్నారు. "వేద అఖిలం ధర్మమూలం" అనే నినాదంతో వేద పరిరక్షణకు పలు కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. వేదమంత్రాలు ఉచ్చరించడం మరియు వాటిని శ్రవణం చేయడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందగలమని స్వామీజీ అన్నారు. పర్యాయ సమయంలో వచ్చే భక్తులకు శ్రీకృష్ణ దర్శనానికి మరియు ప్రసాద స్వీకరణకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని స్వామీజీ వివరించారు. వేదమంత్రాల ధ్వని ఎంతో పవిత్రమైనదని వాటిని శ్రవణం చేయడం ద్వారా మనలోని అనేక దోషాలు తొలగిపోవడమే కాక భగవంతుని ఆగ్రహం పొందగలమన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం నేడు ఎంతో ఉందని స్వామీజీ చెప్పారు.సత్యదేవ మందిర నిర్వాహకులు డాక్టర్ పరుశురామ్ మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి, లక్ష్మీదేవి, దాసాంజనేయస్వామి మరియు ఉమాసాంబశివ స్వామివార్ల విశేషాలను వివరించారు.

మద్వ పురోహితులు మద్వేష్ మాట్లాడుతూ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీ ఆశీస్సులతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి సంవత్సరం యాతగిరి మధ్వ పంచాంగం పేరిట పంచాంగాన్ని ప్రచురిస్తూ అందులో వివిధ పీఠాధిపతులకు చెందిన అనేక విషయాలను పేర్కొంటున్నామని చెప్పారు. శిరూర్ మఠాధిపతులు శ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీ పర్యాయ విశేషాలను కూడా ముద్రించడం జరిగిందని వివరించారు. విశ్రాంతి అధ్యాపకులు పన్యాల నరసింహారావు( బుజ్జి) మాట్లాడుతూ కాకినాడ సమీపాన చొల్లంగి ఆంజనేయస్వామి దివ్య క్షేత్రం ఉందని మధ్వ సాంప్రదాయంలోనే పూజాది కార్యక్రమాలు జరుగుతోందన్నారు.

ఈ ఆలయ ప్రాంగణంలో మధ్వ గురువుల మృతిక బృందావనాలు విశేషంగా ఉన్నాయని వాటికి కూడా మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజాది ఆరాధనా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని వివరించారు. మధ్వాచార్యుల విగ్రహము, వ్యాసరాజ, టీకాచార్య, రఘోత్తమ, రాఘవేంద్ర, సత్య ప్రమో బృందావనాలు ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో మఠ దివాన్ సరళాయెర్, రామ్మూర్తి భట్, శ్రీ రాఘవేంద్ర బృందావన సేవా సమితి ట్రస్ట్ కోశాధికారి వై.వెంకటేష్, జగీర్దార్ ప్రేమ్ కుమార్, ధృవీ, మనోజ్ఞ మనోహర్, తుంగమణి, మౌనిక, విశ్రాంత ఎమ్మార్వో కాలూరి నరసింహారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై తహశీల్దార్ సమీక్ష





**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** :పెద్దాపురంతహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, వీఆర్వోలతో రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సిసిఆర్‌సి కార్డ్‌ల ప్రగతిపై గ్రామాల వారీగా పర్యవేక్షించారు. అలాగే ఇంటి స్థలాల ధరఖాస్తులు, వాటి పరిశీలన, నీటి తీరువా వసూళ్ళతో పాటు పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారం వంటివాటిపై చర్చించి, వీఆర్వోలకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ సంబంధించిన సర్వేలు, ధరఖాస్తుల పరిశీలన వంటివి త్వరితగతిన పరిష్కరించాలని తహశీల్దార్‌వీఆర్వోలను ఆదేశించారు.ఈసమావేశంలో తహశీల్దాం కార్యాలయడిటిటి.కాంతారావు,రమణ,వీఆర్వోలు యేసు ప్రసాద్, సునీత,ప్రసాద్,అప్పారావు, శ్రీనివాస్, సతీష్, వెంకటేశ్వర రావు,వీరభద్రరావు,గంగాధరరావు, సత్య నారాయణ,కొండపల్లి సెక్రటరీ వెంకటేశ్వరరావు, సులోచనా రాణి, వీర్రాజు, ఖండవిల్లిబాబూరావు, పలువురు వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది- ఎంపీపీ గొల్లపల్లి

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్** : అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఏలేశ్వరం మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి కొనియాడారు. బుధవారం ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మన సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ అధికారి జ్యోతి అంకితభావంతో పనిచేస్తూ మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు మన్ననలు పొందారన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జ్యోతి మాట్లాడుతూ తను పనిచేసిన అంతకాలం మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు తమకు సహకరించారని, వారందరూ ప్రోత్సాహంతోటే ప్రభుత్వ ఫలాలను ప్రజల వద్దకు చేర్చమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.సూర్యనారాయణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని అభినందనలు తెలుపుతూ వీడ్కోలు పలికారు.



# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత







**పెద్దాపురం,రూరల్,మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని అలాగే పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధిలో ముందుందని, ఐటిడిపి అధ్యక్షులు, ఎఎంసి డైరెక్టర్ రేలంగివెంకట్రావు, టిడిపి నాయకులు రేలంగి బుజ్జి, కొమ్మిరెడ్డి బుజ్జిలు తెలిపారు. పెద్దాపురం మండలం,చంద్రమాంపల్లి హైస్కూల్ నందు విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు పంపిణి కార్యక్రమం స్కూల్ ఛైర్మన్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి) ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అనంతరంవిద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులుశ్రీవల్లి,ఉపాధ్యాయులువిద్యార్థులుపాల్గొన్నారు.

# ఐక్యూ జెడ్10 లైట్ 5జీ ఆవిష్కరణ

**కాకినాడ, మేజర్‌న్యూస్** : హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ ఫుల్లీ లోడెడ్ 5జీ ఎంటర్‌టైన్మెంట్ కోసం జెడ్10 లైట్ 5జీని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మార్యా మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు, 5జీ అప్‌గ్రేడ్ కావాలనుకునే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా దీనిని రూపొందించామని తెలిపారు. ఈఫోన్ వీడియోలు చూసేందుకు, ఆన్‌లైన్ క్లాసులు వినేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షనల్ ఫీచర్లు, స్టైలిష్ డిజైన్తో ఆకట్టుకుంటుందన్నారు. ఈ ఫోన్‌కు అతిపెద్ద 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండడం విశేషం అన్నారు. మీడియా టెక్ డైమన్సిటీ 6300 5జీ ప్రాసెసర్, స్మూత్ 5జీ కనెక్టివిటీ, ఐపీ64 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ వంటివి విశ్వసనీయ డివైస్‌గా నిలిపాయన్నారు. 4జీబీ, 128జీబీ వేరియంట్ రూ.9,999 (నెట్ ధర రూ.9,499), 6జీబీ 128జీబీ వేరియంట్ రూ.10,999 (నెట్ ధర రూ.10,499), 8జీబీ 256జీబీ వేరియంట్ రూ.12,999 (నెట్ ధర రూ.12,499) ఉన్నాయన్నారు. ఈ ఫోన్ సైబర్ గ్రీన్, టైటానియం బ్లూ రంగులలో కలదన్నారు. జూన్ 25వ తేదీ నుంచి ఐక్యూ ఈస్టోర్, అమెజాన్.ఇన్‌లో లభ్యం కానున్నాయన్నారు. ఎస్‌బీఐ క్రెడిట్/డెబిట్ కార్డుతో కొనుగోలు చేసిన వినియోగదారులకు రూ.500 తక్షణ డిస్కౌంట్ లభిస్తుందన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33/11 కెవి శతాబ్ది పార్క్ దగ్గరలో సబ్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్ .ప్రభాకర్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన తెలుపుతూ పట్టణ పరిధిలోని పాత పెద్దాపురం, చేపల వీధి, తాడితోట, కుమ్మరి వీధి, నాగేశ్వరరావు వీధి, పాతబస్టాండ్, వర్జుల వారి వీధి, మిరపకాయల వీధి,మెయిన్‌రోడ్, ఆర్.బి.పట్నం రోడ్, శివాలయం వీధి, సినిమా సెంటర్, వ్యాపార పుంత, గౌరీకోనేరు, టైలర్స్‌కాలనీ,కొత్తపేట, సత్తిరెడ్డిపేట, బంగారమ్మ గుడి వీధి, వీర్రాజు పేట, పరదేశమ్మ కాలనీ, నువ్వులగుంట వీధి, మరిడమ్మ గుడి వీధి, అంకయమ్మ పేట, పాతహాస్పటల్ వీధి, నవోదయ స్కూల్, రాజీవ్ కాలనీ, వ్యవసాయ బోర్ సర్వీసెస్‌కు, ఎన్‌టిఆర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు.

# వ్యవసాయంలో యాంత్రీకరణ దిశగా రైతు అడుగులు వేయాలి





- వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 688 మంది చిన్న, సన్న కారు రైతులకు రూ.3.82 కోట్ల రాయితీ మంజూరు
- ముందస్తు సాగుపై దృష్టి పెట్టడం ద్వారా జిల్లాలో మూడు పంటలు సాధ్యం
- జులై చివరి నాటికి వెద చల్లటం, నాట్లు వేసే పనులు పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వ్యవసాయంలో యాంత్రికరణ దిశగా రైతులను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్లు, వివిధ యంత్ర పరికరాలను రాయితీపై అందిస్తుందని ఈ సదుపాయాలను జిల్లాలోని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని 688 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి మంజూరైన రాయితీ రూ. 3, 82,80,028ల నమూనా చెక్కును అందజేశారు.

అనంతరం రైతులకు వివిధ రకాల విత్తనాల సంబంధించిన మినీ కిట్లును, పవర్ స్ప్రేలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంలో యాంత్రికరణ ఒక భాగంగా ఉంటుందన్నారు. వ్యవసాయంలో యంత్ర పరికరాలను ఉపయోగించడం ద్వారా శ్రమ, సమయం, ధనం కలిసి రావడంతో పాటు రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసారంగంలో యాంత్రికరణను ప్రోత్సహిస్తూ రైతన్నలకు అవసరమైన యంత్ర పరికరాలను రాయితీలపై అందించడంతో పాటు వివిధరకాల ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలు, అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని యాంత్రికరణదిశగా అడుగులు వేయాలన్నారు. ఈ యంత్ర పరికరాలు సంబంధించి జిల్లాలో బ్యాటరీ, పవర్ సర్ప్రేస్, ట్రాక్టర్‌తో పాటు రోటవేటర్, పవర్ విడర్, బ్రాస్ కట్టర్ వంటి పరికరాలు 688 మంది చిన్న, సన్నాకారు రైతులకు 3.82 కోట్ల రాయితీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందిన్నారు. అదేవిధంగా జిల్లాకు 42 డ్రోన్లు లక్ష్యం కాగ ఇప్పటికి 35 మంది బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయగా, 25 మంది బ్యాంకుల్లో సొమ్ము డిపాజిట్ చేశారన్నారు. జిల్లాలో ఇప్పటికే నాలుగురికి కిసాన్ డ్రోన్లు అందజేయగా ఈ నెల చివరి నాటికి మిగిలిన వారందరికి రాయితీపై డ్రోన్లు అందజేయడం జరుగుతందని ఆయన వెల్లడించారు. సాగులో డ్రోన్ టెక్నాలజీ వినియోగించడం ద్వారా రైతులకు విశేష ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఒక రైతు డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన పెంపొందించుకోవాలిని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగు విధానాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో జూన్ 1వ తేదీనే సాగునీరు విడుదల చేసిందన్నారు. వ్యవసాయ పనులు తొందరగా ప్రారంభించడం ద్వారా మూడు పంటలు వేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో ముందస్తు సాగు విధానంపై ప్రతి ఒక్క రైతుకు అవగాహన కల్పించాలన్నారు. జులై చివరి నాటికి వెద చల్లటం, నాట్లు వేసే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో యంత్రీకరణ లేకపోతే వ్యవసాయమే లేదన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ వైపు రైతులను ప్రోత్సహించే చర్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం (ఎస్ఎంఏఎం) పథకం కింద జిల్లాలో కంబైన్ట్ హార్వెస్టర్లు, డ్రోన్‌లను 80శాతం రాయితీపై రైతులకు అందిస్తుందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం రైతులందరూ మూడు పంటలు సాగు చేసే వారిని ఈ విధానాన్ని మరల తీసుకువచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల మొదటి రోజునే సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ముందస్తు సాగు విధానంతో రైతులకు మూడు పంటలు పండించుకోవచ్చని తద్వారా 50నుంచి 60వేలు ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకుని వెంటనే నారు మడులు వేయడం, వేద జల్లెందుకు అవసరమైన పనులు ప్రారంభించాలని జేడీ ఎన్.విజయ్ కుమార్ తెలిపారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం రమణక్కపేటకు చెందిన ఏ.సాయి చంద్రారెడ్డి, పెద్దాపురం మండలం గోరింక కు చెందిన సాయి కృష్ణ, గొల్లప్రోలు మండలం వన్నెపూడికి చెందిన జి.కొండయ్య, తాళ్లరేవు మండలం మల్లవరానికి చెందిన పి.పాండురంగారావు వ్యవసాయ రంగంలో డ్రోన్లు, పవర్ టిల్లర్లు ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలు వినియోగించుకోవడంద్వారా కలిగే లాభాలను, ప్రయోజనాల ను ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం చిన్నంపేట ఎంపిపిఎస్ పాఠశాల నందు ఎనిమిది సంవత్సరాలు తన సర్వీసును పూర్తి చేసుకొని బదిలీలో భాగంగా ఎంపిపిఎస్ బొజ్జిగుప్ప (కేజీ) నకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థినీవిద్యార్థులు బి.సునీతని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూసం శ్రీను మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న బొప్పెన సునీత ఎస్‌జిటీ విధులు పట్ల అంకిత భావం, జవాబుదారితనంతో పనిచేసి విద్యార్థులను క్రమశిక్షణతో ఉన్నతంగా తీర్చిదిద్ది ఏకలవ్య పాఠశాలలో, రెసిడెన్షియల్ (గిరిజన సంక్షేమ) స్కూల్ నందు చాలామంది విద్యార్థులకు సీట్లు సంపాదించడానికి గుణాత్మక విద్యనుఅందించారని కొనియాడారు. విధులు,సమయపాలన కచ్చితంగా పాటించేవారని అన్నారు.

తదనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎంసి కమిటీవారు శాలువ, బహుమతులతో ఘనంగా సన్మానం చేశారు. బదిలీపై వెళుతున్న బొప్పెన సునీత మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో చక్కగా నా విధులను నిర్వర్తించానని అన్నారు. తదనంతరం పాఠశాలకు బొప్పెన్న సునీత-సంతోష్ దంపతులు పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమ్రరాజు వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ ఇర్ప జయమ్మ, వైస్ చైర్మన్ ఊకె కుమారి, ఎట్టి సంతోష్ కుమార్, సీసం పుష్ప, పూనెం శోభ, కొమరం చంద్రకళ, పూనెం లలిత, పూనెం దేవేంద్ర, పూనెం రాణి, ఊకే కమల, కంగాల అశ్వని, ఊకె వీరమ్మ, కొమరం మహేశ్వరి, సీసం శ్యామల, కంగాల తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న సామూహిక యోగా కార్యక్రమం

**- ఇన్‌చార్జి కమీషనర్ డిఇ ప్రకాశరావు**

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలకసంఘం ఆధ్వర్యంలోఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వంచేప్రతిష్టాత్మకంగా నిర్వహించు చున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21వ తేదీ ఉదయం 6గంటలకు పురపాలక సంఘం వద్ద సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి కమీషనర్ డిఇ ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూఈయోగా కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మెప్మా సిబ్బంది, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొనునున్నట్లు ఇన్‌చార్జి కమీషనర్ తెలిపారు.

## డిడిఓ శ్యామలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓలు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురండివిఎల్‌డిఓ ఎం.శ్యామలను బుధవారం పెద్దాపురం డివిజన్ పరిధిలోగల ఎంపిడిఓలు పెద్దాపురం ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా డివిఎల్‌డిఓ శ్యామల డివిజన్ పరిధిలోని ఆయా మండలాల మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు నిర్వహణ తీరుపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్‌పరిధిలోని ఎంపిడిఓలు, డిఎల్‌డిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

**- ఎంపీ పురందేశ్వరి- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రజలు మెచ్చుకుంటున్నారని, కూటమి ప్రభుత్వమే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, ప్రభుత్వ పనితీరుకు ప్రజల సంతోషంగా ఉన్నారని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మండలంలోని, పిరారామచంద్రపురం గ్రామంలో జడ్పీ హైస్కూల్ లో 72 లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదుల భవన సముదాయమును ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అధ్వాన స్థితిలో ఉన్న అనపర్తి టూ అర్తమూరు రోడ్డుకు మోక్షం కల్పించి, 60 లక్షల రూపాయలు నిధులతో నిర్మించబోయే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రహదారుల రూపురేఖలు మారిపోయాయని, ప్రజాక్షేమం, ప్రజల సంక్షేమం, అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేశాడు



- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన యువతి

**నూజివీడు,మేజర్‌న్యూస్:** ఉంగరాలు మారుస్తూ ఇదే నిశ్చితార్థం,ఇదే వివాహం అంటూతనను నమ్మించిమోసగించాడంటూ నూజివీడు పట్టణంకు చెందిన మహిళ నూజివీడుపట్టణ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు కొర్ర సోనీ తెలిపిన వివరాల ప్రకారం నూజివీడుకు చెందిన ఎలికె సురేంద్ర అనే యువకుడితో తనకు గత నాలుగు సంవత్సరాల నుంచి పరిచయం ఉన్నదన్నారు. సోషల్ మీడియా ద్వారా ఏర్పడిన పరిచయం నేపథ్యంలో తనను వివాహం చేసుకుంటానని చెప్పాడని అందుకు తన పెద్దలు సమ్మతిస్తే అందుకు ఒప్పుకుంటానని చెప్పగా తన అమ్మమ్మ లక్ష్మీ దగ్గరకు వెళ్లి పెళ్లి చేసుకుంటానని చెప్పాడని నాడు ఎటువంటి ఉద్యోగం లేని పరిస్థితుల్లో ఎలా పోషిస్తావని తన అమ్మమ్మ లక్ష్మి అడగడంతో ఉద్యోగం సంపాదించిన తర్వాత పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడు అన్నారు. అయితే ఆ పరిచయంను ముందుకు తీసుకువెళ్లిన అతడు 2023 అక్టోబర్ 10వ తేదీన హైదరాబాదులో ఉంగరాలు మార్చుకుని ఇదే నశ్చితార్థం,వివాహం అంటూ తనను నమ్మించి మోసం చేశాడని తెలిపింది. ఆరు నెలల క్రితం వరకు తమ ఇంట్లో మాట్లాడి ఇంటికి వచ్చి తీసుకువెళ్తానన్న అతడు చివరికి మొఖం చాటేసాడు అన్నారు దీనిపై తమ పెద్దల ద్వారా సురేంద్రను సంప్రదించడానికి ప్రయత్నించానని అయితే గత ఏప్రిల్‌లో తన తండ్రి దావీదు మరణంతో సంప్రదింపులు నిలిచిపోయాయన్నారు. తిరిగి సురేంద్రను వివాహ విషయమై మాట్లాడగా తనకు ఇంకా ఉద్యోగం రాలేదని,అనంతరం తన తల్లిదండ్రులు విజయ్ కుమార్ శ్రీదేవిఒప్పుకోవడం లేదని చెప్పాడన్నారు.దీంతో గతమూడు రోజుల క్రితం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి సైతం ప్రయత్నించానని ఆమె పేర్కొంది.

దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెడతానని సురేంద్రతో అనగా ఎక్కడికైనా వెళ్ళు నేనూ ఎంతకైనా వెళ్తాను అంటూ అటువైపు పెద్దలతో కలిసి తనను బెదిరింపులకు కూడా దిగాడని,తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ నూజివీడు పట్టణ పోలీసులను ఆశ్రయించింది. కాగా దీనిపై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు.

## గిరిజనులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

- ఐటీడీఏ పీవో రాములు నాయక్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంకన్నగూడెంలో "ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్" మరియు "పీఎం-జన్మన్"ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో రాముల నాయక్ హాజరు కాగా తాసిల్దార్ ఉదయ్,ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ మండల స్థాయి అధికారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాములనాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి గిరిజనులకు, పీవీటీజీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అన్ని ప్రతి గిరిజనుల వద్ద ఉండాలని వాటినిఅందించేందుకే ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అన్నారు .అనంతరం శిబిరంలో ఆధార్ నమోదు, ఆరోగ్య కార్డులు, బ్యాంకు ఖాతాలు, పింఛన్లు, టిబి,సికిల్ సెల్ స్క్రీనింగ్,పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పైదా వెంకటేశ్వరరావు, జెడ్‌పీటీసీ సభ్యులు మల్లం వసంతరావు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి,స్కూల్ పుస్తకాలు బ్యాగు షూస్, బెల్ట్, టై,అందిస్తున్నారు. దీనిలో భాగంగా తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర గొల్ల రజిని,మాధవ,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ,వార్డు సభ్యులు వడ్లపట్ల ధర్మయ్య, ఏపూరి కిషోర్,పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో రాజీ పడవద్దు





- నాణ్యత కలిగిన వంట నూనెలు మాత్రమే ఉపాగించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ బుధవారం స్థానిక శనివారం పేటలోని జడ్పీ హైస్కూలను సందర్శించారు. అందించే మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు విద్యార్థులకు అందించే ఆహార విషయంలో రాజీ పడవద్దుఅని అలాగే వంటలలో ఉపయోగించే నూనె విషయంలో మరింతనాణ్యతపాటించాలని సూచించారు. ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాల పైన అవగాహన కలిగించాలని, విద్యార్థులకు అవసరమైనప్పుడు తర్ఫీదు పొందిన వ్యక్తులతో కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని నేటి సమాజంలో మానవక్రమాణ, మాదకద్రవ్యాలవినియోగం పెరిగిపోయిందని కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ సూర్య చక్రవేణి, వన్ స్టాప్ అడ్మిన్ నిర్మల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అదనపు భవన నిర్మాణ వివరాలు వెల్లడి




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రెస్ క్లబ్ అదనపు భవన నిర్మాణానికి సంబంధించి ఆదాయ, వ్యయములు నేటి వరకు జరిగిన పనుల గురించి సభ్యుల సమక్షంలో అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ అధ్యక్షతన నివేదిక సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మన ప్రెస్ క్లబ్ అదనపు భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అలాగే, విరాళాలు అందించిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఏప్రిల్ నుండి జూన్‌వరకు సభ్యుల పుట్టినరోజు వేడుకలును ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ అధ్యక్షత వహించగా,ఐజేయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్ , చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ,కోశాధికారి తోట రాంబాబు ప్రధాన కార్యదర్శిగా ఎమ్ఎన్‌వి సాంబశివరావు అలంకరించిన సమావేశంలో సుమారు 30 మంది సభ్యులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ పాఠశాలలో టీ షర్టులు పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** స్థానిక వీవర్స్ కాలనీ 28వ వార్డులో ఉన్న జీవి ఎస్ఎన్ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రముఖ పారిశ్రామికవేత్త నడపన జగపతిరావు సహకారంతో హెడ్మాస్టర్ భవానీప్రసాదు రాయపూడి ఆధ్వర్యంలో స్కూలు పిల్లలకు టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాలకొల్లు పట్టణ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు విన్నకోట గోపి 29వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మజ్జి శంకరం 28వ వార్డు తెలుగుదేశం నాయకులు యర్రా బాబి 28వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు సంగినీడి మనోజ్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు విన్నకోట గోపి మాట్లాడుతూ దాతల సహకారంతో స్కూల్ హెడ్మాస్టర్ చేస్తున్న అభివృద్ధిని పిల్లలకు అందజేసే విధానాన్ని అభినందించారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు. మధు. లీలా కుమారి. నందిని పాల్గొన్నారు.

## ఎర్ర వంతెనను బాగు చేయండి






**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** దశాబ్దాల క్రితం నిర్మించిన ఎర్ర వంతెన గా పిలవబడే కెనాల్ రోడ్ లో కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది, 1951 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఏ బి శెట్టి ప్రారంభించగా అప్పటి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆచంట పెద్ద గోపాలం చొరవతో నిర్మించారు, 1986 వరదలకి నీటి ప్రవాహానికి వంతెనే కొంచెం డ్యామేజ్ అవడంతో ఓఎన్జిసి సహకారంతో ఐరన్ గ్రిల్స్ సహాయంతో రాకపోకలు సాగించారు, నేటికీ అవి అలాగే ఉన్నాయి, అప్పట్లో కాలువ అటువైపు కరెంట్ ఆఫీసు, హాస్పిటల్స్ కోకోనట్ మర్చంట్ అసోసియేషన్ భవనం, వడ్లవానిపేట, గొల్లవాని చెరువు ప్రాంతాలకు వెళ్లే వారికి ఎంతో సులువుగా ఉండే ఈ వంతెన ప్రస్తుతం శిథిలానికి చేరింది, మంత్రి రామానాయుడు దీనిపై దృష్టి పెట్టి ఈ వంతెనను పునర్నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు , పాలకొల్లు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు ఆర్టీసీ బస్సులను ఎర్ర వంతెన వద్ద ఆపండి అనే ల్యాండ్ మార్కు దీనికి ఉన్నది.

# గ్రామం చిన్నది - రాజకీయాల్లో పెద్దది చినమల్లం





**– ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు : ఎమ్మెల్యే పితాని**

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** మాది ప్రజా పాలన, ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నదే మా లక్ష్యమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం నడిపూడి, చినమల్లం గ్రామాల్లో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. గ్రామం చిన్నది రాజకీయాల్లో పెద్దది చినమల్లం అన్నారు. వైసిపి నాయకుల పై తిరుగుబాటు చేసి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నిధులు లేమి ఉన్నప్పటికీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని చెప్పారు. నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన మహిళను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అభినందించారు. మీ గ్రామాన్ని ఎంత అభివృద్ధి చేసిన మీ రుణం తీర్చుకోలేనని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకు వస్తున్నామని చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. కక్షలు, కార్పన్యాలకు అతీతంగా కూటమి పాలన సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చినమల్లం గ్రామ సర్పంచ్ చిట్టూరి సుబ్రహ్మణ్యం, నడిపూడి సర్పంచ్ బేబీ అన్నపూర్ణ, ఎంపీటీసీ లు బొక్క ఏడుకొండలు, మామిడిశెట్టి కట్లమ్మ,ఎమ్మార్వో అనిత కుమారి,ఎంపీడీవో మరియు కూటమి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కూటమి నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలి : ఎంపిడిఓ



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టి నరసాపురం పంచాయితీ లోని ప్రధాన సెంటం లో బందంచర్ల వెళ్ళే రోడ్లులో డ్రైనేజీ లేక ఇళ్ళ లో వాడిన నీరు రోడ్డుపై చేరి గుంతలు పడి దుర్వాసన రావడంతో పాటు రోడ్డు పై వెళ్ళేవారికి ఇబ్బంది కరంగా వుంది. ఈ విషయంపై స్థానిక సామాజిక కార్యకర్త నాజీర్ పాషా స్థానిక ఎంపీడీవో జి.నాగరాజ కుమారికి ఫిర్యాదు చేసారు. స్పందించిన ఎంపీడీవో సంఘటన స్థలాన్ని పరిశీలించి రోడ్డుపై నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ప్రజలకు మంచి నీటి సమస్య,ఇతర సమస్యలు ఉంటే స్వయంగా తనను సంప్రదించవచ్చని ఎంపిడిఓ తెలిపారు.

# రిలే నిరాహారదీక్షలు తాత్కాలిక విరమణ



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** రిలే నిరాహారదీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లుఏలూరు జిల్లా ఆదివాసి జెఎసి ప్రధానకార్యదర్శి సోదెం ముక్కయ్య తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీని చర్చలకు ఆహ్వానించి నందున రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సోదెం ముక్కయ్య తెలియజేశారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా గత 35 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం డ్రాఫ్ట్ కాపిని మంగళవారం సీఎంఓ కార్యాలయానికి అందజేయడం జరిగిందని,మెగా డీఎస్సీ రిజల్ట్ ప్రకటించే నాటికి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక గిరిజనులకే ఏజెన్సీలో ఉద్యోగాలు అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు. గత 35 రోజులుగా రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న ఆదివాసి నాయకులు,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చుయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, ఆదివాసిసంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు,ఆదివాసి సంక్షేమ పరిషత్ బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు రవ్వ బసవరాజు,పోడియం కొవ్వాడయ్య,గుజ్జు రమేష్ బాబు,కారం వెంకటేశ్వరరావు, పూసం గంగాదేవి, పూసం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శిల్ట్ తొలగింపు పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాబోయే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పురపాలక సంఘ పరిధిలో ఎటువంటి వర్షలు వచ్చిన లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా నివారించేందుకు, దోమల పెరుగుదలను అరికట్టేందుకు అన్ని మేజర్ డ్రైనేజీలు శిల్ట్ తీసే పనులను చేపట్టారు. బుధవారం ఈ పనులను మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, మున్సిపల్ ఇంజనీర్ ప్రవీణ్ చంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్లలో పూర్తిస్థాయిలో షిల్ట్ తొలగించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యాపారులు డ్రైన్లలో చెత్త వేయకుండా సహకరించాలన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలను నియంత్రించాలి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ పట్టణ గౌరవ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు,పట్టణ కన్వీనర్ గూడూరు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పట్టణంలోని అంబేద్కర్ భవనంలో బుధవారం విద్యార్థి తల్లిదండ్రుల ఐక్య కార్యచరణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పట్టణంలో వివిధ కార్పొరేట ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిబంధనలు విరుద్ధంగా విద్యార్థి తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు పుస్తకాల రూపంలో వేల రూపాయలు వసూలు చేయడం అన్యాయం అని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో అర్హత పొందిన విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ సీట్లు అయిపోయినాయి ఫీజు కట్టాలి అని యాజమాన్యాలు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ఉద్దేశి పూర్వకంగానే స్కూలు యాజమాన్యాలు అమలు చేయట్లేదని తల్లిదండ్రులు వా పోతున్నారన్నారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్,జి రాజేష్,పి రామస్వామి,ఏ సందీప్,ఎండి అజిత్,షేక్ మాషాబి,జి శ్రీరామ్, ఏ హనుమంతు, కె ఈశ్వర్,వి లక్ష్మీనారాయణ, పిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం జమ కానీ వారు ఆందోళన చెందకండి



**– సాంకేతిక లోపాల వలన సమస్యలు : ఎమ్మెల్యే బాలరాజు**

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం నగదు జమ కాకపోతే కంగారు పడాల్సిన అవసరం లేదని సాంకేతిక లోపాల వలన అలా జరుగుతుందని ప్రతి తల్లిఖాతాలో నగదు జమఅయ్యేలా చర్యలు తీసుకుంటాం అని పోలవరం శాసనసభ్యులు చిర్రిబాలరాజు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే బాలరాజు అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. తల్లికి వందనంకి సంబంధించి తల్లుల ఖాతాలో నగదు జమ అవ్వలేదనే ఫిర్యాదు అందుకున్న ఎమ్మెల్యే ఆవిష్యంలో దిగులు చెందొద్దన్నారు. సాంకేతిక లోపాలు అలాగే విద్యుత్ బిల్లులకు సంబందించిన కారణాలతో తల్లికి వందనం వర్తించకపోతే వాటికి సంబంధిత ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పిస్తే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు.

కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా వారికి తల్లి కి వందనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తల్లికి వందనం నగదు జమ కావడంతో విద్యార్థుల కుటుంబాలలో పండగ వాతావరణం నెలకొందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు అవి చూసి వార్వలేక ప్రజలను త్రప్పు ద్రోవ పట్టేంచే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

# వైసిపి అంగన్వాడీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అంగన్వాడీ విభాగం ఉపాధ్యక్షురాలుగా మద్ద చంద్రకళ నియమితులయ్యారు, పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ నిరంతరం పార్టీ కోసం పనిచేసే మహిళ నాయకురాలు మద్ద చంద్రకళకు ఈ పదవి రావడంపై పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# 'అల్లూరి' జిల్లా అటవీ ప్రాంతంలో
# భారీ ఎన్‌కౌంటర్







## – ముగ్గురు 'మావో' కీలక నేతలు హతం

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన భారీ ఎన్ కౌంటర్ ఘటన లో ముగ్గురు 'మావో' కీలక నేతలు హతమైనట్లు సమాచారం. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం రంపచోడవరం దేవీపట్నం మారేడుమిల్లి సరిహద్దు అటవీ ప్రాంతంలోని కింటుకూరు గ్రామ సమీపంలో ప్రత్యేక పోలీసులకు, పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు 'మావోయిస్తు నేతలు మృతి చెందినట్లు సమాచారం అందింది. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్రంలోని భూపాలపల్లి జిల్లా వెలిశాయి గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ ఎలియాస్ గణేష్ ఎలియాస్ బిర్సా మృతి చెందినట్లు తెలిసింది అలాగే విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం గ్రామానికి చెందిన మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి భార్య రావి వెంకట చైతన్య ఎలియాస్ అరుణ ఎలియాస్ అంకిత ఎలియాస్ రూప్సీ మృతి చెందినట్లు సమాచారం. అలాగే మరో మావోయిస్టు ఏసిఎం, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంజు సైతం ఈ ఎన్ కౌంటర్ సంఘటన లో హతమైనట్లు సమాచారం. ఈ ఎన్ కౌంటర్ జరిగిన అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు చెందిన ఏకే 47 తుపాకులు, కొంత సామాగ్రి దొరికినట్లు తెలిసింది. మావోయిస్టు నేతలు రవిపై 25 లక్షలు వరకు రివార్డు ఉన్నట్లు అలాగే అరుణపై 20 లక్షలు అవార్డు ఉన్నట్లు సమాచారం. ఆంధ్ర ఒడిస్సా బోర్డర్లో అనేక హింసాత్మక సంఘటనల్లో వీరు కీలక ముద్దాయిలుగా ఉన్నారు. అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో వరుసగా మావోయిస్టులకు ఎదురు దెబ్బలు తగలడం విశేషం. గత రెండు మూడు నెలల్లో మూడు సంఘటనలు జరగడంతో మన్యంలో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు గత ఏప్రిల్ 29న కొయ్యూరు మండలం యు చీడిపాలెం, కంతారం అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన ఆయుధాలు పేలుడు పదార్థాలు స్పెషల్ పార్టీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన జరిగిన వారం రోజుల్లోనే వైరారం మండలం కొయ్యూరు మండలం సరిహద్దు అటవీ ప్రాంతంలో కాకులు మామిడి వద్ద పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఇరువురు నేతలు హతమైయ్యారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు నేతలు కాకూరి పండన్న ఎలియాస్ జగన్, రమేష్ మృతి చెందారు. ఆ తర్వాత మావోయిస్టులు సంచారం అంతగా లేని కింటుకూరు అటవీ ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్తు నేతలు హతమైయ్యారు. గత కొంతకాలంగా అల్లూరి జిల్లా రంపచోడవరం మారేడుమిల్లి వై రామవరం అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు దళాలు మావోయిస్టులు ఆచూకీ కోసం జల్లెడ పడుతున్నాయి. అలాగే ఈమధ్యకాలంలో మావోయిస్టులు సంచారం అటవీ ప్రాంతంలో కనిపించడంతో పోలీసులు అప్రమత్తమై హైఅలర్ట్ ప్రకటించడంతోపాటు నిఘా పెట్టారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ దళాలు మావోయిస్టు గాలింపు చర్యలు మమ్మురంగా నిర్వహిస్తున్నారు.

## సీతపల్లి వాగులో ఇరువురు గల్లంతు
### - మృతదేహాలు వెలికితీత



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : అటవీ ప్రాంతంలో సరదాగా ఒకరోజు గడుపుదామని స్నేహితులతో వచ్చిన ఇరువురి యువకులు సీతపల్లి వాగులో గల్లంతై మృతి చెందారు. రంపచోడవరం మండలం సీతపల్లి వాగులో స్నానాలకు దిగి బుధవారం ఇద్దరు గల్లంతు అయ్యారు. మృతదేహాలు కోసం పోలీసులు స్థానికుల సహాయంతో వాగులో గాలించి ఒడ్డుకు చేర్చారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోటి కేశవరం గ్రామానికి చెందిన సుమారు 12మంది విహారయాత్రకు వచ్చి ప్రమాదంలో చిక్కుకున్నారు. వారిలో రాకేష్, హర్ష సరదాగా స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు కొట్టుకుపోతుండగా స్థానికులు కాపాడారు. అయితే అప్పటికే వారు మృతి చెందారు. ఏజెన్సీ ప్రాంతంలో విహారయాత్రకు వచ్చే పర్యాటకులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పోలీసులు, ప్రభుత్వం విహారయాత్ర స్థలాల్లో గట్టి రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. రంపచోడవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టాదారు మార్పిడి, పోలవరం ముంపు సమస్య పరిష్కరించాలి
### - ఐటిడిఏ పీఓకి సిపిఐ ఆధ్వర్యంలో వినతి



**చింతూరు,మేజర్‌న్యూస్** : ఎటపాక పట్టాదారు మార్పిడి, పోలవరం ముంపు సమస్య పరిష్కరించాలని చింతూరు ఐటిడిఏ పీఓ కి సీపీఐ ఆధ్వర్యంలో వినతి అందించారు. బుదవారం సీపీఐ ఆధ్వర్యంలో చింతూరు బంక్ దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి ఐటిడిఏ ఎదురుగా ధర్నా చేపట్టి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ పీవో అపూర్వ భరత్‌కి అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లడుతూ భూ పట్టా పాస్ బుక్ మార్పిడి చేపట్టాలని, తల్లిదండ్రులు పేరు మీద ఉన్న పాస్‌బుక్‌లు కుటుంబ వారసుల మీద పట్టా పాస్‌బుక్‌లు మార్చాలని, మార్పిడి జరగని ఎడల పట్టాదారు మరణిస్తే రైతు భరోసా లాంటి పథకాలు నామినికి అందించాలన్నారు. వారికి అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా గుర్తించాలన్నారు. ఎటపాక మండలంలోని గన్నవరం, కృష్ణవరం గ్రామాలను పోలవరం ముంపులో చేర్చి, పరిహారం, పునరవాసం కల్పించాలన్నారు. గోదావరీ వరదల సమయంలో ము రుమూరు గ్రామం నుండి గుండాల గ్రామం వరకు వరదలతో రోడ్డు బ్లాక్ అయ్యి వరద ముంపులో ఉన్నవారికి 3 నెలలకు సరిపడ సరుకులు ఇచ్చి పదివేల రూపాయలు అందించాలన్నారు.

50 సంత్సరాలు నిండిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, స్పౌస్ పెన్షన్లు అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎలీషాల నాగరాజు, పద్దం సత్తెమ్మ, సున్నం శ్రీను, పొలమంచి సత్యం, చిచ్చడీ శ్రీను, దానే ముత్తమ్మ, పడ్డం సీతమ్మ, నానీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



**- రూ.20 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 32 మంది బాధితులకు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్**

**- ఇప్పటివరకు 159 మందికి రూ.1.53 కోట్ల లబ్ధి**

**పెరవలి మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జనవరి 18వ తేదీ బుదవారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వివిధ కారణాలతో అనారోగ్యం బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందిన, పొందుతున్న 32 మంది పేదలకు 19,92,477 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలను స్వయంగా పంపిణీ చేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 159 మందికి రూ.1.53 కోట్ల లబ్ధిఅందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నిడదవోలు పట్టణంతో పాటు, రూరల్, ఉండ్రాజవరం,పెరవలి మండలాల్లోని పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామన్నారు. కోరుమామిడికి చెందిన పసలపూడి నాగచంద్రం బేబీకి ఎల్ వోసీ ద్వారా 4 లక్షలు మంజూరు చేయించినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వం లో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిది భరోసా కల్పిస్తుందన్నారు. పెరవలి మండలానికి సంబందించి ముక్కామల గ్రామానికి చెందిన రేలంగి ప్రశాంత్ రూ.70,000లు, అక్కిన వెంకటేశ్వరవు రూ.59,000లు, నల్లకుల వారిపాలెం గ్రామానికి చెందిన చెల్లింకి రామకృష్ణ రూ.42,000లు, కడింపాడుకి చెందిన కూరశాల పుల్లారావు రూ.20,000లు, పెరవలి గ్రామానికి చెందిన పితాని లక్ష్మి రూ.59,000/లు, కానూరు గ్రామానికి కొమ్మిశెట్టి తాతాజీ రూ.69,000లు అందచేశారు. పేదలకు డబ్బులేక, వైద్యం అందక చనిపోయే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యానికి అయ్యే ఖర్చును మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మంత్రి దుర్గేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెరవలి మండల నాయకులు రేలంగి రాజేష్, సత్తిబాబు, వీరవల్లి శ్రీను, సలాది శ్రీహరి, మానికిరెడ్డి కృష్ణ, రాంబాబు, కోపల్లా నాని, రంకిరెడ్డి ప్రసాద్, పట్టాభి, వెంకట్, కోలా సీతయ్య. మూర్తి, వర్రే పెద్దబులు, ఫణి తదితరులు పాల్గొన్నారు.